# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.16-11-2023 గురువారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 14-11-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/156- ది.13-10-2023 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/157- విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తము 32 నెంబర్లు శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టులు మంజూరు కాబడియున్నవి. అందులో కేవలం 19 మంది మాత్రమే శానిటరీ ఇన్స్పెక్టర్లుగా పనిచేయుచున్నారు. మిగిలిన 13 మంది పోస్టులు పదోన్నతి, రిటైర్మెంటు మరియు చనిపోవుట వలన ఖాళీలు ఏర్పడినవి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వులు జి.ఓ.యమ్.యస్.780, తేది.20-11-2008 ప్రకారం శానిటరీ పోస్టుకు అర్హత ఏమనగా "హెల్త్ అసిస్టెంట్ గా రెండు సంవత్సరములు సర్వీసు పూర్తి చేసుకొని ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ పాసై మరియు డిప్లమో ఇన్-శానిటేషన్ టెక్నాలజీ కోర్సు పాసై యుండవలెను. అలాగే ఉన్న పోస్టులలో 70% పదోన్నతి ద్వారా మిగిలిన 30%ను డైరెక్టరు రిక్రూట్మెంటు ద్వారా నియమించవచ్చును.

విజయవాడ నగరపాలక సంస్థలో కేవలం 32 నెంబర్లు శానిటరీ ఇన్స్పెక్టరు పోస్టులు మంజూరు కాబడి యున్నవి. అందులో 70% పదోన్నతి క్రింద కేవలం 22 పోస్టులు మాత్రమే వచ్చును. మిగిలిన 10 పోస్టులు డైరెక్టు రిక్రూట్మెంటు క్రింద భర్తీ చేయవలసియున్నది. కావున, 22 పోస్టులకు గాను కేవలం 19 మంది మాత్రమే పని చేయుచున్నారు. ఖాళీగా వున్న 3 శానిటరీ పోస్టులను భర్తీ చేయుటకు గాను హెల్త్ అసిస్టెంట్ క్యాడర్ నుండి అర్హత కలిగిన 12 మంది సీనియారిటీ లిస్టును తయారు చేయడమైనది. జి.ఓ.యం.యస్.నెం.5, తేది.14-01-2003 ప్రకారం యస్.సి.(SC) క్యాడర్ నందు సరిపడినంత (15%) ఉన్నందున, 52వ పాయింట్ జనరల్ కేటగిరి నుండి చూపడమైనది, రోస్టర్ పాయింట్ 56 మరియు 58 నందు అర్హులైన హెల్త్ అసిస్టెంట్లు లేనందున ఖాళీగా చూపబడినది. రోస్టర్ కమ్ సీనియారిటీ ప్రకారం 12 మందిని ప్యానల్ నందు ఉంచుతూ ఈ ప్యానల్ ను ఆమోదించుటకు గాను మరియు జి.ఓ.యమ్.యస్.నెం.780 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్ మెంటు (F1) డిపార్ట్ మెంటు, తేది.20-11-2008 ననుసరించి శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయుటకుగాను స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

| వరుస నెం. | రోస్టర్ పాయింట్ నెం. | హెల్త్ అసిస్టెంట్ పేరు సర్వశ్రీ | కేటగిరి | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | 49 - BC(B) | ఎన్.విజయ రాజు | SC | |
| 2 | 50 - OC | పి.వి.సత్యనారాయణ | BC | |
| 3 | 51 - OC | వై.యస్.కమలాకర్ | SC | |
| 4 | 52 - SC | కుప్పాల నరసింహరావు | BC-D | |
| 5 | 53 - OC | జి.శివ కుమార్ | BC | |
| 6 | 54 - BC(A) | యమ్.శ్యామ్ సుందర్ పిళ్ళై | OC | |
| 7 | 55 - OC | పి.వి.శివాజీ | OC | |

| | | | | |
|---|---|---|---|---|
| 8 | 56 OC–(PHC) | | | |
| 9 | 57 - SC | యస్.జానకి రామ్ | SC | |
| 10 | 58- ST | | | |
| 11 | 59 - OC | వై.ఆదినారాయణ | SC | |
| 12 | 60 - BC (B) | యు.ఆనంద్ కృపాల్ | SC | |
| 13 | 61 - OC | యమ్.శివరామకృష్ణ | BC-A | |
| 14 | 62 - SC | గుర్రం నరసింహారావు | BC-D | |

(ఆర్ సి. ఎఫ్ 2-100255/2023)

3/158- శ్రీ ఎ.ప్రసాదరావు గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము సీనియర్ అసిస్టెంట్ గా హెల్త్ సెక్షన్ నందు పని చేయుచున్నానని తాను ది.31-12-2023వ తేదిన స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది.31-12-2023 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రివైజ్డు పెన్షన్ రూల్స్ ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రివైజ్డు పెన్షన్ రూల్స్ 44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండుదురు. సదరు అర్జీదారుడైన శ్రీ ఎ.ప్రసాదరావు గారు ది:25.3.1991వ తేదీన అటెండరుగా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా, టైపిస్ట్, పిదప సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందినారు. ప్రస్తుతము సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 32 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది.02.01.1962 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:31-01-2024 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 32 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:16-10-2023న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:25-10-2023న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ ఎ.ప్రసాదరావు గారు ధృవీకరించియున్నారు. అర్జీదారు ప్రస్తుతము హెల్త్ సెక్షన్ నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము స్టాండింగ్ కమిటీ వారిదైయున్నందున సదరు శ్రీ ఎ.ప్రసాదరావు, సీనియర్ అసిస్టెంట్ వారిని ది:31-12-2023 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘం వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(C1-117726/2023 ; E.No.44749)

4/159- శ్రీ వి.లక్ష్మీనారాయణ గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము సీనియర్ అసిస్టెంట్ గా అకౌంట్స్ సెక్షన్ నందు పని చేయుచున్నానని తాను ది.31-12-2023వ తేదిన స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది.31-12-2023 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules.44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండుదురు. సదరు అర్జీదారుడైన శ్రీ వి.లక్ష్మీనారాయణ గారు ది:07-08-1995 వ తేదీన జూనియర్ అసిస్టెంట్ గా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందినారు. ప్రస్తుతము సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 28 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది 14-05-1962 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:31-05-2024 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 20 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:07-10-2023న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:18-10-2023న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ వి.లక్ష్మీనారాయణ గారు ధృవీకరించియున్నారు. అర్జీదారులు ప్రస్తుతము అకౌంట్స్ సెక్షన్ నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము స్థాయీ సంఘం వారిదైయున్నందున సదరు శ్రీ వి.లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ వారిని ది:31-12-2023 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘం వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(C1-117192/2023 ; E.No.44107)

5/160- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 M.A&UD, తేది.15-3-1997 మరియు G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.83 M.A&UD, తేది.15-3-1997 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు ఆర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనముల యందు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2023

| SL. NO. | FILE NO. | NAME (Sarvasri) | ASSESSMENT NO. | WARD NO. | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A8-106166/2023 | Sri Tudimella Suresh | 1073181755 | 57 | 1126/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలులో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్తిపన్ను 01-04-2023 నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.

(Rc.AC2/A8-106166/2023)

6/161- విజయవాడ నగరపాలక సంస్థ నందు శ్రీ యల్. పార్ధసారధి గారు జోనల్ కమీషనర్ గా పనిచేయుచూ ది.31.10.2022న స్వచ్ఛంద పదవీ విరమణ చేసియున్నారు. సదరు జోనల్ కమీషనర్ గారికి వారి సెలవు ఖాతాలో నిల్వ ఉన్న సెలవును నగదుగా మార్చుకొనుటకు గాను ప్రభుత్వము వారు Roc.No.20024/666/2022/A, Dt.12.12.2022 ప్రకారము ఉత్తర్వులు జారీ చేయుచూ కమీషనర్, నగరపాలక సంస్థ వారిని నగదు చెల్లించు విషయములో తగు చర్యలు తీసుకొనవలసినదిగా తెలియజేసినారు.

అందుపై, ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుచున్న 3 జోనల్ కమీషనర్లుకు పోస్టులు ప్రభుత్వము వారిచే మంజూరుకాబడి యుండలేదు. సదరు జోనల్ కమీషనర్ల పోస్టులు ప్రభుత్వము వారిచే మంజూరు కాబడే లోపు జోనల్ కమీషనర్లుకు జీత భత్యములు నగరపాలక సంస్థ సాధారణ పద్దు నుండి చెల్లించుటకునూ, కౌన్సిల్ వారు తమ తీర్మానం నెంబరు 35, తేది.30.10.2019 నందు ఆమోదము తెలిపి ఉన్నారు.

ప్రస్తుతము శ్రీ యల్. పార్ధసారధి, రిటైర్డ్ జోనల్ కమీషనర్ గారి ఖాతాలో నిల్వ ఉన్న 300 రోజుల సెలవును నగదుగా మార్చుకొనుటకుగాను, వారికి విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ పద్దు నుండి చెల్లించుటకునూ, స్థాయి సంఘము వారి ఆమోదము కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ వారి ప్రతిపాదనను చదవడమైనది.

(Rc.C1-112224/2022)

7/162- శ్రీ కె.అమృత రాజ్ కుమార్ గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము శానిటరీ ఇన్స్ పెక్టర్ గా పని చేయుచున్నానని తన అనారోగ్య కారణాల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొన్నందున తనను ది.31-12-2023 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, రూల్ నెం.43 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము సదరు అర్జీని నోటీసుగా భావించి పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules-43 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 20 సంవత్సరముల సర్వీసు పూర్తై ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుందురు. సదరు అర్జీదారుడు శ్రీ కె.అమృత రాజ్ కుమార్ గారు ది. 05-09-1986 నందు హెల్త్ అసిస్టెంట్ గా సర్వీసు నందు చేరియున్నారు. దరిమిలా శానిటరీ ఇన్స్ పెక్టర్ గా పదోన్నతి పొంది ప్రస్తుతము శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 37 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది: 15-07-1962 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:31-07-2024 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూల్.43 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 20 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:30-09-2023న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:20-10-2023న వారి లేఖ ద్వారా సదరు పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ కె.అమృత రాజ్ కుమార్ గారు ధృవీకరించియున్నారు. అర్జీదారుడు ప్రస్తుతము శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము స్థాయి సంఘము వారిదైయున్నందున, సదరు శ్రీ కె.అమృత రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ వారిని ది:31-12-2023 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకుగాను స్థాయి సంఘము వారి ఆమోదము కోరుతున్న ఆఫీస్ సూచనను చదవటమైనది.

(Rc.F2-117295/2023 ; E.No.45943)

8/163- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాంగోపాల్ సత్రం స్టాల్స్ నందలి 6 షాపులను లీజుకు కేటాయించుటకు ది.10-10-2023న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.25-10-2023న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.3కు రెండు టెండర్లు దాఖలు అయినవి మరియు షాప్ నెం.2 (SC), 4, 8 & 9లకు సింగిల్ టెండర్లు దాఖలు అయినవి. షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 2 (SC) | Billa Sasikala, W/o. Babu Rao, D.No.15-59, Ambedkar Nagar, Tanguturu, Prakasham-523274. Cell No.9701977967 | 1,69,740/- | 1,73,000/- | -- | 42,435/- | 120/- | Single Highest bidder |
| 2 | 3 | Nabhani Durga Prasad, S/o. N.Venkanna, D.No.8-1-9/3, Ramgopalvari Street, Wynchipet, VJA-01. Cell No.7097344413. | 1,69,740/- | 1,69,740/- | 1,72,000/- | 42,435/- | 4,715/- | Highest Bidder |
| 3 | | Ganta Raju, S/o. G.Appana, D.No.9-23-31, Pothuna Appanna St., Kothapet, VJA-01. Cell No.9441714251. | 1,69,740/- | 1,69,740/- | 1,70,000/- | 42,435/- | 4,715/- | 2nd bidder |
| 4 | 4 | Dodda Nirosha, W/o. D.Vishwam, D.No.43-79-15, Krishna Hotel Centre, Ajithsingh Nagar, VJA-15. Cell No.9291667560. | 1,69,740/- | 1,75,000/- | -- | 42,435/- | 4,715/- | Single Highest bidder |
| 5 | 8 | Gamidi Harika, W/o. G.Vijay, D.No.8-27-18, Abothulavari Street, Wynchipet, VJA-01. Cell No.9182768105. | 1,69,740/- | 1,72,000/- | -- | 42,435/- | 4,715/- | Single Highest bidder |
| 6 | 9 | Gamidi Lakshmi, W/o. G.S.V.V.Prasad, D.No.8-27-18, Abothulavari Street, Wynchipet, VJA-01. Cell No.9346224898. | 1,69,740/- | 1,72,000/- | -- | 42,435/- | 4,715/- | Single Highest bidder |

ఇందుపై, బహిరంగ వేలము నందు షాపు నెం.3నకు శ్రీ యన్.దుర్గాప్రసాద్ గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మొత్తము కంటే అధికముగా రూ.2,260/-లు మరియు సీల్డ్ టెండరు నందు షాపు నెం.2 (SC)నకు శ్రీమతి బి.శశికళ గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ కంటే అధికముగా రూ.3,260/-లు, షాపు నెం.4నకు శ్రీమతి డి.నిరోషా గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ కంటే అధికముగా రూ.5,260/-లు, షాపు నెం.8నకు శ్రీమతి జి.హారిక గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ కంటే అధికముగా రూ.2,260/-లు మరియు షాపు నెం.9నకు శ్రీమతి జి.లక్ష్మి గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ కంటే అధికముగా రూ.2,260/-లు కోట్ చేసియున్నారు. ఇందు షాపు నెం.1నకు ఎవ్వరూ టెండరు కొనుగోలు చేసియుండలేదు. మరియు షాపు నెం.3 మినహా మిగిలిన షాపులకు సింగిల్ టెండర్లు మాత్రమే దాఖలు కాబడియున్నవి.

కావున, పై పట్టికలో చూపబడిన షాపులకు బహిరంగ వేలములో ఆఫీసు వారు నిర్ణయించిన ధరావత్తునకు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారుల యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మొత్తము మరియు గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను అనగా షాపు నెం.2నకు నెలసరి అద్దె రూ.120/- X 6 నెలలు = రూ.720/- మరియు షాపు నెం.3, 4, 8 & 9లకు నెలసరి అద్దె రూ.4,715/- X 6 నెలలు = రూ.28,290/-లను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి, Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N1-29992/1992 – E.No.44992)

9/164- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-10-2023 నుండి ది.31-10-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.16-11-2023వ తేదీ గురువారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

10/165- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో ట్రాఫిక్ పోలీసుల రికార్డుల ప్రకారం రెండు ప్రాంతాలు బ్లాక్ స్పాట్లు అనగా తరచుగా యాక్సిడెంట్లు జరుగు ప్రాంతముగా గుర్తించబడినవి. వాటిలో భాగంగా గవర్నమెంట్ ప్రెస్ మరియు సి.కె. రెడ్డి రోడ్డులో గల అన్నా క్యాంటీన్ ప్రాంతాలలో సుప్రీమ్ కోర్టు కమీటీ ఆదేశాల మేరకు బ్లాక్ స్పాట్ కమిటీ సదరు రెండు బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో గమనించి అక్కడ యాక్సిడెంట్లు జరగడానికి గల కారణాలను మరియు వాటిని నియంత్రించడానికి చేపట్టవలసిన జాగ్రత్తలు గుర్తించడం జరిగినది.

కావున సదరు పని నిమిత్తం గవర్నమెంట్ ప్రెస్ మరియు సి.కె. రెడ్డి రోడ్డులో గల అన్నా క్యాంటీన్ ప్రాంతాలలో రోడ్డు సేఫ్టి జాగ్రత్తలు అనగా డైరెక్షన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, సోలార్ బ్లింకర్లు మరియు రోడ్డు మార్కింగులు ఏర్పాటు చేయుట కొరకు రూ.43.85 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Road safety measures at Block spots located at Govt. Press in Bhagathsingh Road and Anna Canteen in CK Reddy Road in Works Division II. | 43.85 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-119819/2023)

11/166- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 60వ డివిజన్ లోని డిస్నీ లాండ్ రోడ్ నందు గల ముస్లిం శ్మశానవాటిక అంత్యక్రియల కార్యకలాపాలకు ఇబ్బందిగా ఉన్నందున స్థానిక ప్రజల ఫిర్యాదు పై గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీ ఎండి. రుహుల్లా మరియు మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు సదరు ముస్లిం శ్మశాన వాటికను మెరుగుపరచి అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు .

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.48.37 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Improvement of Muslim Burial ground with Construction of Compound wall, Raising and levelling the ground & providing CC pavement at Vambay colony 60th Division. | 48.37 lakhs |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు మరియు పనిని వెంటనే చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా స్టాండింగ్ కమిటీ వారి అనుమతికి లోబడి ముందు పరిపాలన మంజూరు చేయుచు టెండర్ పిలుచుటలో గౌరవ ఛైర్ పర్సన్ గారు తీసుకొన్న చర్యలు ర్యాటిఫై చేయవలసినదిగా స్టాండింగ్ కమిటి వారిని కోరడమైనది. (Rc.No.E11-119816/2023)

12/167- విజయవాడ నగర పరిధిలో డోరు నెంబరు:23-37-8, భగత్ సింగ్ రోడ్డు, సత్యనారాయణపురం నందలి ఆర్.ఎస్.నెంబరు:126/1 గల స్థల విస్తీర్ణము 325 చ. గజముల స్థలమును శ్రీ గండూరి వెంకట విశ్వనాద్ గారి ద్వారా క్రయము (Doc.No.10051/2016, dt.24-10-2016) పొందిన శ్రీ పి.గౌతమ రెడ్డి గారు సదరు స్థలము నుండి 225.33 చ.గ లేక 188.405 చ.మీ స్థలమును వారి సతీమణి శ్రీమతి ఉషా గౌతమ్ గారికి రిజిస్టర్ గిఫ్ట్ డీడ్ నెంబరు: 11859/2017, Dt.08-11-2017 ద్వారా స్వాధీనపరచగా సదరు స్థలములో స్టిల్ట్ + గ్రౌండ్ ఫ్లోరు నందు ప్రొఫెషనల్ ఆఫీసు + 2 అదనపు అంతస్తుల నివాసము కొరకు నిర్మాణము చేపట్టదలచి బి.ఎ.నెంబరు:1073/ 2990/B/VMC /SAT/2017, Dt.27-12-2017 ద్వారా భవన నిర్మాణ అనుమతి కొరకు దాఖలు పర్చుచూ సదరు స్థలములో మాస్టర్ ప్లాను ప్రకారము 60 అడుగుల రోడ్డు విస్తీర్ణము కొరకు 21.31చ.గ లేక 17.82 చ.మీ స్థలమును గిఫ్ట్ డీడ్ (దానపత్రం) ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు దఖలు పరిచియున్నారు.

గతములో సదరు మొత్తము స్థలముపై విజయవాడ నగర పాలక సంస్థ వారు శ్రీ పూనూరు గౌతమ రెడ్డి గారి పేరున ఖాళీ స్థల పన్ను విధించుటపై మరియు సదరు స్థలము ఆక్రమించి అనధికార ఎ.సి.షెడ్డు నిర్మాణము చేసినారనియు సదరు నిర్మాణముపై పన్ను విధించుటపై శ్రీమతి విజయలక్ష్మి గారు ఫిర్యాదు దాఖలు పరచుచూ సదరు స్థలము తన భర్త మరణం తదుపరి తనకు గల ముగ్గురు కుమారులకు వారసత్వపు హక్కుద్వారా సమాన వాటాలుగా రాబడిన స్థలమును తన పెద్ద కుమారుడు నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించినట్లుగాను మరియు అదే విషయముపై ఫిర్యాదు చేయగా ఇరువురికి విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించిన విచారణ నందు వారి ఇరువురి దగ్గర గల డాక్యుమెంట్లను సమర్పించియున్నారు.

అందుపై టైటిల్ హక్కుల నిర్ధారణకు సంబంధించిన అంశంగా ఉన్నందున, పార్టీలు సమర్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని సూచించబడింది మరియు అటువంటి సమయం వరకు, యథాతథ స్థితి 01-04-1999 నాటికి నిర్వహించబడాలి అంటే, శ్రీమతి జి.విజయలక్ష్మి పేరు మీద ఆస్తిపన్ను (VLT)ని సక్రమంగా కొనసాగించవలసినదిగా డిప్యూటి కమీషనరు రెవెన్యూ మరియు సిటి ప్లానరు వారికి ఆదేశాలు జారీ చేయటమైనది.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీ పూనూరు గౌతమ రెడ్డి గారి పేరున విధించబడిన ఆస్తి పన్ను ఆర్.సి.ఎ9-101477/2018, తేది: 24-02-2018 ద్వారా రద్దు పరచుచూ మరియు శ్రీమతి ఉషా గౌతమ్ గారు దాఖలు పరచిన భవన నిర్మాణ అనుమతిని రద్దు పరచియున్నారు.

తదుపరి శ్రీమతి ఉషా గౌతమ్ గారు గౌరవ హై కోర్టు వారిని ఆశ్రయించి రిట్ పిటిషన్ నెంబరు: W.P.No.31977/2018 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ వారు ఎ.సి.షీటు నిర్మాణము తొలగించుట పై జారీ చేసిన నోటీసు నందు పేర్కొనబడిన HMC యాక్ట్ నందలి సెక్షన్

452(2) నందు పేర్కొన్న ఉత్తర్వుల తేది:28-08-2018 ప్రకారము విజయవాడ నగర పాలక సంస్థ వారిచే నిర్మాణ తొలగింపును ఆపుటకు చాలెంజ్ చేస్తూ గౌరవ హైకోర్టు నందు దాఖలు పరచియున్నారు.

అందుపై గౌరవ హై కోర్టు వారు ఎ.సి.షీటు నిర్మాణము కూల్చివేత పై తాత్కాలిక స్టే ఉత్తర్వులు తేది: 06-09-2018 ద్వారా మరియు తేది:23-11-2018 ద్వారా జారీ చేసియున్నారు.

తదుపరి భవన నిర్మాణముపై శ్రీమతి పి.ఉషా గౌతమ్ గారు తేది:28-02-2023 ద్వారా గౌరవ స్థాయి సంఘము వారికి దాఖలు పరచిన అర్జీ నందు తమ స్థల యాజమాన్యపు హక్కుల ప్రకారము దాఖలు పరచిన భవన నిర్మాణము అనుమతిని స్థల హక్కు పత్రములు పరిశీలించకనే తప్పుడు ఫిర్యాదుల ప్రకారము ది.24-02-2018న భవన నిర్మాణ అనుమతిని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారనియు మరియు ఎటువంటి అవకాశము ఇవ్వకనే భవన నిర్మాణముపై అనుమతులను రద్దు చేసియున్నారని తెలియజేసియున్నారు.

పై వివరములతో కూడిన శ్రీమతి పి.ఉషా గౌతమ్ గారి లేఖను విజయవాడ నగర పాలక సంస్థ యొక్క ఎం.ఎస్.సి శ్రీ మనోహర్ రెడ్డి గారికి పై దరఖాస్తు పై న్యాయ సలహా కొరకు ది.24-03-2023 న లేఖ నెంబరు:Rc-G2-E.No.29848(NTR District), న పంపుట జరిగినది. సదరు శ్రీ మనోహర్ రెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ గారు వారి ది.07-08-2023 నాటి లీగల్ అభిప్రాయము నందు శ్రీమతి ఉషా గౌతమ్ రెడ్డికి ఇచ్చిన భవన నిర్మాణ అనుమతిని రద్దు చేయు విషయములో కమీషనర్ స్వయంగా నిర్ణయం తీసుకోలేని పరిస్తితిలో కార్పొరేషన్ యొక్క స్టాండింగ్ కమిటీకి మాత్రమే అటువంటి విషయాలను పరిష్కారం చేసే అధికారం ఉంటుందనియు అందువలన హైకోర్టులో ఉత్తర్వులు వచ్చిన తదుపరి స్టాండింగ్ కమిటీ వారు నిర్ణయం తీసుకోవచ్చునని తెలియజేసియున్నారు.

ది.07-10-2023న గౌరవ హై కోర్టు వారు W.P.No.31977/2018 నందు పై ది.28-02-2023 తేదీ (VMC) నాటి పిటిషనర్ యొక్క అర్జీని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క స్టాండింగ్ కమిటీ ముందు ఉంచడం ద్వారా వీలైనంత త్వరగా పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించబడింది.

శ్రీమతి పి.ఉషాగౌతమ్ గారు తేది:28-02-2023 ద్వారా గౌరవ స్థాయి సంఘము వారికి దాఖలు పరచిన అర్జీ ప్రకారము డోరు నెంబరు:23-37-8, భగత్ సింగ్ రోడ్డు, సత్యనారాయణపురం నందలి ఆర్.ఎస్.నెంబరు: 126/1 గల స్థలము నందు దాఖలు పరచిన భవన నిర్మాణ అనుమతి పై మునిసిపల్ స్టాండింగ్ కౌన్సెల్ వారి సూచనల మేరకు మరియు గౌరవ హై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తగు నిర్ణయము గైకొనుటకు గాను గౌరవ స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-120008/2023)

13/168- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 41వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు 41వ డివిజన్ నందు దర్గా దగ్గర మస్జిద్ నకు కాంపౌండ్ వాల్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.28,31,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ నందు దర్గా దగ్గర మస్జిద్ నకు కాంపౌండ్ వాల్ నిర్మించుటకు గురించి.<br>కాంపౌండ్ వాల్ పొడవు : 171.50mt | 28.31 |
| | మొత్తము | 28.31 |

అంచనా విలువ రూ.28,31,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-117595/2023)

14/169- విజయవాడ సర్కిల్-1 పరిధిలోని 40వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు 40వ డివిజన్ నందు ఎన్టీఆర్ స్ట్రీట్ నుండి బాలభాస్కర్ నగర్ స్ట్రీట్ వరకు సి.సి రోడ్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.36,91,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 40వ డివిజన్ నందు ఎన్టీఆర్ స్ట్రీట్ నుండి బాలభాస్కర్ నగర్ స్ట్రీట్ వరకు సి.సి రోడ్ నిర్మించుటకు గురించి.<br>సి.సి రోడ్ పొడవు :500.00mt<br>వెడల్పు :5.00mt & 2.5mt | 36.91 |
| | మొత్తము | 36.91 |

అంచనా విలువ రూ.36,91,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-118187/2023)

15/170- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 41వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు 41వ డివిజన్ నందు అంబేద్కర్ స్ట్రీట్ మరియు రంగూన్ సాహెబ్ స్ట్రీట్ నందు సి.సి రోడ్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.23,00,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ నందు అంబేద్కర్ స్ట్రీట్ మరియు రంగూన్ సాహెబ్ స్ట్రీట్ నందు సి.సి రోడ్ నిర్మించుటకు గురించి.<br>సి.సి రోడ్ పొడవు : 240.00mt<br>వెడల్పు : 5.00mt | 23.00 |
| | మొత్తము | 23.00 |

అంచనా విలువ రూ.23,00,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-117772/2023)

16/171- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రాణిగారితోట 18వ డివిజన్ నందు ఉన్న బాలస్వామి వీధి రోడ్డులో కొత్తగా డ్రైనేజీ లైన్ మరియు వాటర్ పైప్ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్న రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. సదరు రోడ్డు నందు వర్షపు నీరు నిలుస్తున్న కారణంగా గుంతలమయంగా మారింది మరియు రాత్రి సమయం నందు తరుచుగా వాహనాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున వెంటనే C.C రోడ్డు నిర్మించవలసినదిగా డివిజన్ కార్పొరేటర్ గారు తమ లేఖ నందు పేర్కొన్నారు.

కావున సదరు లేఖ అనుసరించి సిమెంట్ రోడ్డు వేయుటకు గాను అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయుట జరిగినది.

| S.No. | Division | Name of the work | Est. Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1 | 18 | Laying of CC Roads at BalaSwamy Street in Ranigarithota, Division No.18. | 25.52 |
| | | Total | 25.52 |

కావున సదరు పని చేపట్టుటకు తయారు చేసిన అంచనా వ్యయము రూ.25.52 లక్షలను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయు నిమిత్తం, మరియు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.
(Rc.EE-III-119279/2023)

17/172- ది.05-01-2023 మరియు ది.12-09-2023న గల శ్రీ జి.దాసు, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారి అర్జీని చదవటమైనది.

విజయవాడ నగర పాలక సంస్థ, ఇంజినీరింగ్ విభాగము నందు శ్రీ జి.దాసు, ది.31-03-2018 నుండి రోడ్డు గ్యాంగ్ మజ్దూరుగా పనిచేయుచున్నాడు. అతను 7వ తరగతి పాసైనాడు అని మరియు హెవీ డ్రైవింగ్ లైసెన్సు కూడా 2003 సంవత్సరము నుండి కలదని, కావున, తనకు డ్రైవరుగా పదోన్నతి కల్పించవలసినదిగా కోరియున్నాడు.

విజయవాడ నగర పాలక సంస్థలో 90 మంది డ్రైవర్ పోస్టులు మంజూరు కాబడియుండగా, కేవలం 20 మంది మాత్రమే ప్రస్తుతం డ్రైవర్లుగా పనిచేయుచున్నారు. మిగిలినవి రిటైర్ మెంటు, ప్రమోషన్స్ మరియు చనిపోవుటచే ఖాళీలు ఏర్పడినవి.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సర్వీసు రూల్స్ మరియు రూల్-9 ఆఫ్ APLGS రూల్స్ ప్రకారం ఎవరైనా మూడు సంవత్సరములు పూర్తి చేసి, డ్రైవర్ పోస్టుకు అర్హత ఉన్న యెడల డ్రైవరుగా పదోన్నతి కల్పించవచ్చును. రోడ్డు గ్యాంగ్ మజ్దూరు టైమ్ స్కేలు రూ.20,000/- - రూ.61,360/- డ్రైవర్ యొక్క టైమ్ స్కేలు రూ.27,500/- - రూ.87,480/-లు శ్రీ జి.దాసు, మజ్దూరుకు 5 ½ సంవత్సరములు పూర్తి అయ్యినది, హెవీ డ్రైవింగ్ లైసెన్సు కలదు.

కావున, శ్రీ జి.దాసు, రోడ్డు గ్యాంగ్ మజ్ధూరు గారికి డ్రైవర్ గా పే స్కేలు రూ.27,500/- - రూ.87,480/-లు నందు పదోన్నతి కల్పించు విషయములో తగు నిర్ణయం చేయవలసినదిగా స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.13-100293/2023)

18/173- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాంబే కాలనీ 'D' బ్లాక్ కళ్యాణమండపమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.18-10-2023న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.02-11-2023న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన సింగిల్ టెండరుదారు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. సెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | Sri Chilakala Durga Sai,<br>S/o. Ch.Chandra Sekhar,<br>A Block No.252,<br>Vambay Colony,<br>Vijayawada-520015.<br>Cell No.9052654099. | 10,84,906/- | 10,90,500/- | 10,90,000/- | 2,71,230/- |

శ్రీ చిలకల దుర్గాసాయి, S/o. చంద్ర శేఖర్, టెండరుదారుడు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తముగా రూ.10,90,500/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.5,594/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు. శ్రీ చిలకల దుర్గాసాయి పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున వాంబే కాలనీ 'D' బ్లాక్ కళ్యాణమండపమును సంవత్సరమునకు రూ.10,90,500/-లు మరియు అమలులో ఉన్న GST 18% రూ.1,96,290/-లతో కలిపి రూ.12,86,790/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-137179/2018 – E.No.32574)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 16-11-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.16-11-2023 గురువారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.16-11-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపుతీర్మానములు**

| | |
|---|---|
| 1/156 | ధృవీకరించడమైనది. |
| 2/157 | వాయిదా వేయడమైనది. |
| 3/158 | ఆమోదించడమైనది. |
| 4/159 | ఆమోదించడమైనది. |
| 5/160 | ఆమోదించడమైనది. |
| 6/161 | ఆమోదించడమైనది. |
| 7/162 | ఆమోదించడమైనది. |
| 8/163 | ఆమోదించడమైనది. |
| 9/164 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశములు:** |
| 10/165 | ఆమోదించడమైనది. |
| 11/166 | ర్యాటిఫై చేయడమైనది. |

| | |
|---|---|
| 12/167 | ప్లాన్ అప్రూవల్ చేయుటకు ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 13/168 | ఆమోదించడమైనది. |
| 14/169 | ఆమోదించడమైనది. |
| 15/170 | ఆమోదించడమైనది. |
| 16/171 | ఆమోదించడమైనది. |
| 17/172 | ఆమోదించడమైనది. |
| 18/173 | వాయిదా వేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎంజెండా లోని 9|164 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.10.2023 నుండి 31.10.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1.10.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.10.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 10,98,69,704 | 22,20,86,905 | 33,19,56,609 | 17,88,40,091 | 15,31,16,518 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,26,99,178 | 48,31,133 | 5,75,30,311 | 1,03,48,223 | 4,71,82,088 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 21,54,28,260 | 5,18,61,337 | 26,72,89,597 | 7,57,22,352 | 19,15,67,245 |
| 3 | **అమృత్ పథకము** | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘుము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | | 8,44,55,330 | | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘుము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 198,02,02,919 | 0 | 198,02,02,919 | 0 | 198,02,02,919 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,41,020 | 0 | 2,41,020 | 0 | 2,41,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 10,63,44,665 | 0 | 10,63,44,665 | 1,16,00,000 | 9,47,44,665 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 5,00,000 | 40,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.10.2023 నుండి 31.10.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు



| వ. నెం. | వివరములు | 1.10.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.10.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 0 | 0 | 0 | 0 |
| 31 | కాపు కార్పోరేషన్ నిధులు | 62,50,071 | | 62,50,071 | 39,48,546 | 23,01,525 |

| 1.10.2023 నుండి 31.10.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | ③ |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 5,98,50,425 |
| 2 | ఇతర పన్నులు | 6,33,89,879 |
| 3 | వృత్తి పన్ను | 1,92,60,525 |
| 4 | ఇతరములు | 4,49,57,984 |
| 5 | యు.ఎన్.ఐ.డి.ఓ ప్రాజెక్టు అమౌంట్ రియంబర్స్ మెంట్ | 8,64,89,429 |
| | మొత్తం | 27,39,48,242 |
| | ఖర్చులు | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 10,96,30,551 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 24,99,988 |
| 3 | జీత భత్యములు | 1,08,58,800 |
| 4 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,35,200 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 20,92,994 |
| 6 | ఇ పి ఎఫ్ చెల్లింపులు | 3,25,307 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 45,61,033 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 16,83,742 |
| 9 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 27,50,373 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 3,81,445 |
| 11 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 8,74,954 |
| 12 | పి. ఆర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 1,43,086 |
| 13 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 10,81,489 |
| 14 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 20,053 |
| 15 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 30,21,737 |
| 16 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 1,96,000 |
| 17 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,58,665 |
| 18 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 2,36,324 |
| 19 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 4,10,862 |
| 20 | టెలిఫోన్ బిల్లులు | 2,91,936 |
| 21 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 22 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,53,59,635 |
| 23 | పెట్రోల్ కొనుగోలు | 20,78,283 |
| 24 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 4,88,773 |
| 25 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 7,96,397 |
| 26 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 2,00,000 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 14,78,370 |
| 28 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 3,35,394 |
| 29 | పి. ఆర్. ఓ గౌరవ వేతనము | 39,700 |
| 30 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 53,00,000 |
| | మొత్తము | 17,88,40,091 |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.84480010201020010O1VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల అక్టోబర్ 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ ) |
| 1 | ఏ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 7,57,22,352 |
| | **మొత్తము** | **7,57,22,352** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

14/11/23
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

14/11/23
M3

Supdt e/c
14/11/23